తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, ఫిబ్రవరి 18, 2025 | సంపుటి-1 సంచిక-68 పేజీలు - 09
The Largest Readers Local Digital



# శిఖం భూములు హాం ఫట్!

## దర్జాగా అక్రమ నిర్మాణాలు

- కోట్ల విలువైన ప్రభుత్వ భూములు స్వాహా
- ప్రభుత్వ క్రీడా ప్రాంగణం మాయం
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికుల డిమాండ్

ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జారాయుళ్లు పాగా వేస్తున్నారు.. అది ప్రైవేట్ భూమి అయినా, ప్రభుత్వ భూమి అయినా చివరికి చెరువుల శిఖం భూములైనా వదిలిపెట్టరు.. ఓవైపు ప్రభుత్వం చెరువుల శిఖం భూములను, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు హైడ్రా రూపంలో కార్యాచరణ చేపడితే.. మరోవైపు భూ బకాసురులు యధేచ్ఛగా కబ్జా పర్వాన్ని కొనసాగిస్తున్నారు.. కబ్జా చేస్తున్న విషయాన్ని ప్రజలు ఎన్నిమార్లు ఫిర్యాదులు చేసినా అధికారుల్లో చలనం కనిపించడం లేదు.. ప్రభుత్వ భూమిలో క్రీడా ప్రాంగణాన్ని మంజూరు చేస్తే కొందరు కబ్జాదారులు ఆ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం పలు విమర్శలకు గురి చేస్తోంది.. మెదక్ జిల్లా కేంద్రంలోని చెరువుల శిఖం భూముల్లో జరుగుతున్న భూ కబ్జాపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం..

(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్)

3





2

# ఉద్యమ కెరటానికి జన నీరాజనం!

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పండగ వాతావరణం
- గ్రామ స్థాయి నుండి సంబరాలు

తెలంగాణ ఉద్యమ కెరటం.. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధినేత, రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 71వ జన్మదిన వేడుకలు ఉమ్మడి మెదక్ జిల్లాలో సోమవారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ శ్రేణులు తమ నేత, తెలంగాణ జాతిపతి అయిన కేసీఆర్‌కు అభిమానదళం నీరాజనాలు పలికారు. జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేయడమే కాకుండా మొక్కలు నాటారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



## పదిలో వంద శాతం.. ఉత్తీర్ణత సాధించాలి

- విద్యార్థుల భవిష్యత్‌కు పది పరీక్షలు కీలకం
- ఎలా స్థిరపడాలో ఇప్పుడే ఆలోచించుకోవాలి
- ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి
- చదువును నిర్లక్ష్యం చేయొద్దు
- లక్ష్యాన్ని నిర్దేశించుకొని సాధనకు కృషి చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

7

# డప్పుల దరువుతో దద్దరిల్లిన గుమ్మడిదల

- డంప్ యార్డు నిర్మాణానికి వ్యతిరేకంగా రోడ్డెక్కిన మహిళలు
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన
- ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న విశ్వకర్మ సంఘం నాయకులు
- నల్లవల్లిలో భజనలు చేస్తూ ఆందోళనలు
- డంపింగ్ యార్డ్ నిర్మాణం ఆపేయాలని ఎంపీని కోరిన నల్లవల్లి గ్రామస్తులు



గుమ్మడిదల మున్సిపాలిటీలో ప్యారా నగర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా గత 13 రోజులుగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమంలో డప్పు చప్పులతో సోమవారం నాడు దద్దరిల్లిపోయింది. ఉదయం బస్టాండ్ వద్ద గ్రామంలోని మహిళలు యువకులు చేరుకొని ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. డప్పు చప్పులతో గ్రామంలోని వీధులన్నీ దద్దరిల్లిపోయాయి. ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలో ఈ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.. నల్లవల్లిలో భజన రూపంలో నిరసన వ్యక్తం చేశారు.

- గుమ్మడిదల రూరల్, సిరి న్యూస్

వివరాలు 4లో






- ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పండగ వాతావరణం
- గ్రామ స్థాయి నుండి సంబరాలు

# ఉద్యమ కెరటానికి జన నీరాజనం!

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) తెలంగాణ ఉద్యమ కెరటం.. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధినేత, రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 71వ జన్మదిన వేడుకలు ఉమ్మడి మెదక్ జిల్లాలో సోమవారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ శ్రేణులు తమ నేత, తెలంగాణ జాతిపతి అయిన కేసీఆర్‌కు అభిమానదళం నీరాజనాలు పలికారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉమ్మడి జిల్లాలో కేసీఆర్ పుట్టిన రోజున పండగ వాతావరణంలో జరుపుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేయడమే కాకుండా మొక్కలు నాటారు.

అంతేగాకుండా ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ముఖ్యంగా మెదక్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి ఆయా నియోజకవర్గాల్లో భారీ ఎత్తున కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అంతేగాకుండా ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో ఉన్న కేసీఆర్‌ను ప్రత్యక్షంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు అందజేశారు.

# భక్తులతో కిటకిటలాడిన భగలాముఖి శక్తిపీఠం

- ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**శివంపేట్, ఫిబ్రవరి 17 (సిరి న్యూస్ ):** అత్యంత మహిమాన్విత శక్తిపీఠాలలో ఒకటైన మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీభగలాముఖి శక్తిపీఠం ద్వితీయ వార్షికోత్సవ పర్వదినం సందర్భంగా భగలాముఖి ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్శి శాస్త్రుల లక్ష్మి-వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో భగలాముఖి అమ్మవారికి విశేషమైన హరిద్రార్చన, అభిషేకం, బగలా అష్టోత్తర నామర్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం, మంగళనీరాజనంతో పాటు అమ్మవారికి మహాపూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. ద్వితీయ వార్షికోత్సవపర్వదినం సందర్భంగా అమ్మవారికి పసుపు రంగు వస్త్రాలు, హరిత వర్ణ పుష్పాలతో విశేష అలంకరణ చేసి నానావిధ ఫలాలతో నైవేద్యం సమర్పించారు. భగలాముఖి నామస్మరణతో మార్మోగిన శక్తిపీఠం పరిసరాలు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి శివ్వంపేటలో భగలాముఖి అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త -స్వరూప దంపతులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మన్సూర్ , టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బిసి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు యాదవ్, సిలువేరి వీరేశం, ఆలయ నిర్వాహకుడు సూర్య కుమార్ గౌడ్  కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మ వెంకటేశ్వర్, ముద్దగల లక్ష్మి నరసయ్య, పబ్బ మహేష్ గుప్తా పాల్గొన్నారు.



- కోట్ల విలువైన ప్రభుత్వ భూములు స్వాహా
- ప్రభుత్వ క్రీడా ప్రాంగణం మాయం
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికుల డిమాండ్

# శిఖం భూములు హాంఫట్!

## దర్జాగా అక్రమ నిర్మాణాలు




**(మెదక్ ప్రతినిధి-సిరిన్యూస్)** చెరువులను కాపాడాలనే సదుద్దేశంతో ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హైడ్రా ద్వారా భూములను కాపాడుతుంటే మెదక్ జిల్లా కేంద్రంలో మాత్రం కొందరు భూ బకాసురులు యథేచ్ఛగా శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. పట్టణంలోని సర్వే నంబర్ 700లోని ఏదుల చెరువును గత పాతికేళ్ల నుండి అక్రమణకు గురవడంతో గత ప్రభుత్వం ఆ స్థలంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసింది. కానీ కొందరు ప్రభుద్దులు ఏకంగా ఆ క్రీడా ప్రాంగనాన్నే కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా అడ్డుకొనే వారు లేకుండా పోయారు. ఈ విషయమై స్థానిక ప్రజలు నిరసనలు, పిర్యాదులు చేసినా ఫలితం కనిపించలేదు. రోజురోజుకు అక్రమార్కుల ఆగడాలకు అంతులేకుండా పోవడంతో అసైన్డ్ భూములతో పాటు ఏకంగా చెరువులు సైతం కబ్జాకు గురైతున్నాయి. ఇది కేవలం ఏదుల చెరువులోనే కాదు సర్వే నంబర్ ఒకటిలో గల పిట్లం చెరువులో కూడా కొనసాగుతున్న తంతు. పిట్లం చెరువు విస్తీర్ణం 105 ఎకరాలకు పైనే ఉంటుంది. అదికూడా దాదాపు 20 ఎకరాల వరకు కబ్జా అయింది. ఇక ఇప్పటికే పట్టణం నడి మధ్యలో గల మల్లంచెరువు సగానికి పైగా కనుమరుగయ్యింది. మిగిలిన సగం చెరువుకు ఇరిగేషన్ అధికారులు బౌండరీలు, కంచె ఏర్పాటు చేశారు. సర్వే నంబర్ 700లో గల ఏదుల చెరువులో దాదాపు మూడు ఎకరాలు అక్రమార్కులు ఇప్పటికే స్వాహా చేశారు. ఈ చెరువు విస్తీర్ణం 13 ఎకరాల 11 గుంటలు, ఇది గొలుసుకట్టు చెరువు కావడంతో పై నుండి సకాలంలో కాలువ నీరు రాక సగభాగం మైదానంగా మారింది. దీంతో ఈ స్థలంలో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి హయంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల కొరకై 2 ఎకరాలు కేటాయించగా మిగిలిన 11 ఎకరాల పైచిలుకు భూమి చెరువుగా ఉండేది. 1990 కంటే ముందే ఈ చెరువులో అర ఎకరం కబ్జా చేసి కిషన్ కాలనీగా మార్చారు. అందులో ఒక వ్యక్తి కొన్ని ప్లాట్లు కొనుగోలు చేశాడు. అదే సమయంలో పట్టణ అభివృద్ధి కొరకై రోడ్డు నిర్మాణం చేపట్టగా ఇందులో రెండు కుటుంబాలు పూర్తిగా ఇండ్లు కొల్పోయారు. వారికి ఈ కిషన్ కాలనీలో ఇంటిస్థలం ప్రభుత్వం కేటాయించింది. అయితే వారిరువురి మధ్య జరిగిన తగాదాలు కోర్టు వరకు వెళ్లగా ఇద్దరు ఇండ్లు నిర్మించుకునేందుకు వీలుగా కోర్టు అనుమతులు ఇచ్చింది. కేవలం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు ఇరువురి మధ్య వ్యక్తిగత తగాదాలకు మాత్రమే. అంతేకానీ అట్టి స్థలంలో ఇతరులెవ్వరూ నిర్మాణాలు చేపట్టడానికి వీలులేదు. కానీ ఈ తీర్పును కొందరు వ్యక్తులు ఆసరాగా చేసుకుని అక్రమ నిర్మాణాలకు దిగారు. దీంతో అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ సర్వే 700లలో రిజిస్ట్రేషన్, అమైన్మెంట్ను రద్దు చేశారు. అంతేకాకుండా 2014 కంటే ముందు మెదక్ ఆర్డీవోగా పనిచేసిన వనజాదేవి ఇట్టి స్థలంలో ప్రభుత్వ భూమి అని బోర్డును ఏర్పాటు చేసినప్పటికీ దానిని తొలగించిన కొందరు ఘనులు చెరువు భూమిని కబ్జా చేశారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కిషన్ కాలనీలో గల ఇంటి స్థలాలను మున్సిపాలిటీ అసిస్మెంట్ చేసి ఇంటి నంబర్ కేటాయించి బిల్డింగ్ నిర్మాణ అనుమతులను జారీ చేసింది. నిబంధనల ప్రకారం అసిస్మెంట్ పై బిల్డింగ్ పర్మిషన్ ఇవ్వకూడదు. కానీ అందుకు విరుద్ధంగా గత పాలకులు అనుమతులు మంజూరి చేయించారు. దీంతో ఏదుల చెరువులో అక్రమ కట్టడాలకు అక్రమార్కులు శ్రీకారం చుట్టారు. ఇందులో కొంత భూమిని గత ప్రభుత్వం షాదిఖానాకు కేటాయించగా స్థానికులు అడ్డుకున్నప్పటికీ అప్పటి ప్రభుత్వం ప్రజల వాదనను పట్టించుకోక పోవడంతో ప్రస్తుతం అక్కడ షాదిఖానా నిర్మాణం జరిగింది. దీనిని ఆసరాగా చేసుకుని దాని పక్కన ఖాళీగా ఉన్న శిఖం భూమిలో పట్టణంలోని ఒక వ్యక్తి అక్రమంగా ఒక భవనాన్ని నిర్మించి అందులో ప్రస్తుతం మైనార్టీ కళాశాలకు అద్దెకు ఇచ్చి నడుపుతూ ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికే అద్దెకిచ్చి కిరాయి వసూలు చేయడం గమనార్హం.

### అధికారులకు కనిపించడం లేదా?



ఇక పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం చేపట్టగా మిగిలిన 11 ఎకరాల ఏదుల చెరువులో దాదాపు మూడు ఎకరాలు కబ్జాకు గురైంది. తాజాగా క్రీడా ప్రాంగణమే కబ్జా చేసి ప్రస్తుతం ఓ ప్రయివేట్ కట్టడం యధేచ్ఛగా కొనసాగుతుంది. ఈ నిర్మాణానికి సంబందించిన అన్ని అనుమతులు ఉన్నాయని కొందరు చేయి తడుపుకున్న లోకల్ లీడర్లు చెప్పడం విడ్డూరంగా ఉంది. ఇంత జరుగుతున్నా అటువైపు తొంగిచూసిన నాథుడే లేడు. ప్రభుత్వ ఆస్తులను కాపాడే పాలకులు పట్టించుకోక పోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తీరు కొనసాగితే మిగిలిన చెరువులతో పాటు ప్రభుత్వ భూమలు కూడా కబ్జా చేసే ఘనులు జిల్లా కేంద్రంలో చాలా మంది ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చొరవ చూపి చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కాపాడే బాధ్యత చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# దప్పుల దరువుతో దద్దరిల్లిన గుమ్మడిదల



- దంప్ యార్డు నిర్మాణానికి వ్యతిరేకంగా రోడ్డెక్కిన మహిళలు
- తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన
- ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న విశ్వకర్మ సంఘం నాయకులు
- నల్లవల్లిలో భజనలు చేస్తూ ఆందోళనలు
- డంపింగ్ యార్డ్ ను నిలిపివేయాలని ఎంపీని కోరిన నల్లవల్లి గ్రామస్తులు

గుమ్మడిదల మున్సిపాలిటీలో ప్యారా నగర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా గత 13 రోజులుగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమంలో డప్పు చప్పులతో సోమవారం నాడు దద్దరిల్లిపోయింది. ఉదయం బస్టాండ్ వద్ద గ్రామంలోని మహిళలు యువకులు చేరుకొని ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. డప్పు చప్పులతో గ్రామంలోని ప్రధాన వీధులన్నీ దద్దరిల్లిపోయాయి. ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా విశ్వకర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలో ఈ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు నల్లవల్లిలో భజన రూపంలో నిరసన వ్యక్తం చేశారు. - గుమ్మడిదల రూరల్, సిరి న్యూస్



## డంపింగ్ యార్ ను నిలిపివేయాలని ఎంపీని కోరినే నల్లవల్లి గ్రామస్తులు

మా నల్లవల్లి గ్రామ పరిధిలోని డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిలిపి వేసే విధంగా తమ వంతు సహకారం అందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావును నల్లవల్లి గ్రామస్తుడు ఫయాజ్ కోరినట్లు తెలిపారు. గత 13 రోజులుగా ఆందోళన చేపడు తున్న ఏర్పాటు పనులు చురుకుగా సాగించాలని వెంటనే మాకు సహకారం అందించి పనులు నిలిపి వేసే విధంగా ప్రయత్నం చేయాలని వారు కోరారు. అవసరమైతే వెనుకడుగు వేయకుండా నల్లకోటు ధరించి పోరాటం చేయడానికి ఆమె సిద్ధంగా ఉన్నానని తెలిపినట్లు ఫయాజ్ తెలిపారు






## తహసిలార్ కార్యాలయం ఎదుట మహిళల నిరసన..

మండల కేంద్రమైన గుమ్మడిదల లోని తహసిల్దార్ కార్యాలయం ముందు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే భవిష్యత్ తరాలలో బతుకులన్నీ ప్రశ్నార్థకంగా మారుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి నుండి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు సూచించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరుగుతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పన్నారు.

# డంప్ యార్డు వద్దే..వద్దు..

- నర్సాపూర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**నర్సాపూర్ ఫిబ్రవరి 17 ( సిరి న్యూస్)** ప్యారా నగర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నర్సాపూర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ చుట్టూ అడవి ప్రాంతం కావడంతో నర్సాపూర్ లో ఎటువంటి కాలుష్యం లేదు హైదరాబాదు నుండి నిత్యం వేల సంఖ్యలో పర్యటకులు అర్బన్ పార్క్ ను సందర్శిస్తుంటారు. ఇప్పుడిప్పుడే నర్సాపూర్ అభివృద్ధి చెందుతుంది అందరం పార్టీలకు అతీతంగా ఈ డంపింగ్ యాడ్ ను వ్యతిరేకించాలని అవసరమైతే రాబోయే ఎన్నికలను కూడా బహిష్కరించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణారావు ముదిరాజు మాజీ కౌన్సిలర్ గోడ రాజేంద బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్ద రమేష్ గౌడ్ కొత్త శ్రీనివాస్ జ్ఞానేశ్వర్ గుప్తా ఆంజనేయులు గౌడ్ కుమ్మరి నాగేష్ పంబల బీక్షపతి దావూద్ సంగసాని రాజు రమేష్ యాదవ్ మహేష్ యాదవ్ సుధీర్ శ్రీకాంత్ మోమిన్ పాల్గొన్నారు.




# వైద్యం అందక మహిళ మృతి

**రామచంద్రపురం, ఫిబ్రవరి 17 సిరి న్యూస్:** వైద్యం అందక కుంభమేళాకు వెళ్లిన రామచంద్రపురంకు చెందిన మహిళ మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇవి. ఇక్రిస్సాట్ లో పనిచేస్తున్న బిల్లా కృష్ణ రామచంద్రపురం పట్టణంలోని సండే మార్కెట్ వద్ద నివసిస్తున్నాడు. ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాకు ఈనెల 14వ తేదీ ఉదయం కృష్ణ తల్లి బిల్లా లక్ష్మి (58), సోదరుడు నాగరాజు అతని కుటుంబ సభ్యులు కలిసి వెళ్లారు. 15వ తేదీ రాత్రి సమయంలో అక్కడే తీసుకున్న రూమ్ కు వంట చేసుకుందామని బయలుదేరారు. ఐదారు కిలోమీటర్లు నడిచిన తర్వాత కిక్కిరిసిన జనం ఉండడంతో ఉదయమే వెళ్లామని తిరిగి వస్తుండగా ఊపిరి ఆడక ఆయాసంతో లక్ష్మి కింద పడిపోయింది. అక్కడున్న నాగరాజు ఇతర కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెని ముందుగా ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఓ ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. అక్కడ జనాలు ఎక్కువగా ఉండటంతో పక్కనే మరో హాస్పిటల్ కి తీసుకు వెళ్ళమని అక్కడి వైద్యులు సూచించడంతో వెంటనే అక్కడికి తీసుకువెళ్లారు. శ్వాస ఆడక ఆయాసంతో బాధపడుతున్న లక్ష్మికి ఆక్సిజన్ ను అందించమని కోరినప్పటికీ అక్కడ వైద్యులు ఎవరు పట్టించుకోలేదని కృష్ణ వాపోయాడు. చివరికి శనివారం రాత్రి 12 గంటల సమయంలో తన తల్లి మృతి చెందిందని వైద్యులు తెలిపారన్నారు. చేసేదేమీ లేక తల్లి మృతదేహాన్ని తీసుకొని తన సోదరుడు నాగరాజు కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్నాడన్నారు.



# రామ్ రావ్ మహరాజ్‌కు భారతరత్న ఇవ్వాలి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17 ( సిరి న్యూస్ ):** బంజారా గిరిజనుల ఆరాధ్యదైవం బాల బ్రహ్మాచారి బంజారా లంబాడా శక్తి పీట్ జాతీయ అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ సంత్ తపస్వి డా. రామ్‌రావ్‌మహరాజ్‌కు భారతదేశంతరుపున వారికి భారతరత్న ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ సోమవారం నారాయణ ఖేడ్‌లో డిమాండ్ చేశారు. భారత దేశంలోని 15 కోట్ల జనాభా గల బంజారాల ఆధ్యాత్మిక గురువు బంజారాలను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేసిన గురువు, బంజారాల జీవితాల్లో మార్పు కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. భారత దేశంలోని అన్నీ రాష్ట్రాల్లో అన్ని తాండల్లో పర్యటిస్తూ దేవాలయాల నిర్మాణలకు కృషి చేస్తూ బోగ్ పూజలు చేస్తూ చేడు మార్గాల నుండి ఆధ్యాత్మిక భక్తి భావం వైపు మలచి వారిని చదువుకునే విదంగా చైతన్యన్నీ తీసుకోవచ్చారని తెలిపారు. ఇలా ఎన్నో అనేక కార్యక్రమాలు చేపడుతూ మహరాజ్ 85 సంవత్సరాలుగా తిండి లేకుండా ఫలహారం మీదనే వుంటూ శివైక్యం చెందారన్నారు. కావున కేంద్ర, ప్రభుత్వం వారి సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో గిరిజన నాయకులు రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్, ప్రకాష్ నాయక్, బద్య నాయక్‌పాల్గొన్నారు.

# నిరుపేద దళిత కుటుంబానికి ఆపన్నహస్తం

- చిన్నారులకు రూ.72 వేల రూపాయల పోస్టల్ డిపాజిట్ల అందజేత
- మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**గజ్వేల్, ఫిబ్రవరి 17(సిరి న్యూస్) :** గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతు బండారి రవీందర్ గత పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. రవీందర్ కు భార్య అనిత 6సంవత్సరాల లోపు ముగ్గురు కుమార్తెలు స్నేహిత ,6 లౌక్యశ్రీ,4 రిశిక, 2 ఉన్నారు. రెండు నెలల క్రితం రవీందర్ తండ్రి మల్లయ్య సైతం మరణించడంతో ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయింది. దీనావస్థలో ఉన్న ఈ కుటుంబానికి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తండ్రిని కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు ఒక్కొక్కరికి 24వేల రూపాయల చొప్పున పోస్టల్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను చిన్నారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి , మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి , గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు, ఆకలి చావులు ఉండకూడదని, వ్యవసాయాన్ని పండగగా మార్చాలని పదేళ్ళు కెసిఆర్ తీవ్రంగా కృషి చేసి రైతుకు అండగా నిలిచాడని, నేటి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో ఈ సంవత్సర కాలంలో గణనీయంగా రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా పుట్టెడు దుఃఖంలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచి సహృదయంతో ఆదుకున్న మాదాసు శ్రీనివాస్కి రవీందర్ భార్య అనిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకి, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, సినియర్ నాయకులు, ఊడేం కృష్ణారెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణా గౌడ్, మద్ది రాజిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రావు, గొడుగు స్వామి, రమేష్‌గౌడ్, రఘుపతి రెడ్డి, విష్ణు రెడ్డి, రమేశ్, మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ కో ఆప్షన్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# కుల మతాల పేరిట లబ్ధి పొందుతున్న బీజేపీ

- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**గజ్వేల్, ఫిబ్రవరి 17(సిరి న్యూస్):** భారతీయులకు బీడీలు వేసి తన్ని తరిమే స్తుంటే ప్రధాని నరేంద్ర మోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మర్యాదలంటూ బిజెపి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన గజ్వేల్ లో మీడియాతో మాట్లాడారు. లక్షలాది రూపా యల అప్పు చేసి అమెరికా వెళుతున్న యువత, విద్యార్థులపై కొత్త కొత్త అంక్షలు విధిస్తూ వేధిస్తున్న ట్రంప్ ప్రభుత్వాన్ని నిలదీయాల్సింది పోయి అమెరికాకు వత్తాసు పలకడం ఆ పార్టీ నైజాన్ని బయటపెడుతోందని ఆక్షేపించారు. కుల గణన చేపట్టి రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోగా, జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ కులం, మతం పేరిట విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. అయితే స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి చేసిన కాంగ్రెస్ ఏ కులం, మతానికి మద్దతు పలకదని, కుల మతాలకు అతీతంగా దివంగత ఇందిరా, రాజీవ్ గాంధీలు పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయగా, అదే బాటలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో కుల గణనలో పాల్గొనని బిఆర్ఎస్ నేతలు తప్పుల తడకగా ఉందని పేర్కొనడంతో పాటు బీసీలను తప్పుదో పట్టించే విధంగా మాట్లాడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కెసిఆర్ కుటుంబం కోసమే కుల గణన మరోసారి నిర్వహిస్తుండగా, ఇప్పుడు కూడా తమ వివరాలు బయటపడొచ్చనే భయంతో పాల్గొనే అవకాశం లేదని వివరించారు.

# రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నర్సాపూర్, ఫిబ్రవరి 17 (సిరి న్యూస్):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుతున్నానని అన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణ ఎస్సై విస్తృత తనిఖీలు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17 (సిరి న్యూస్):** శాంతినగర్ చౌరస్తాలో సంగారెడ్డి పట్టణ ఎస్సై విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కువగా ఈ రూట్‌లో పిల్లలు బండ్లు నడుపుతున్నారని తల్లిదండ్రులు ఈ విషయంపై కఠినంగా వ్యవహరించాలని మొదటిసారిగా కౌన్సిలింగ్ ఇచ్చి పంపించామని, ఎస్సై శివ కుమార్ తెలిపారు. పిల్లల భవిష్యత్తు కొరకై వారికి స్కూటీలు ఇవ్వకండి. త్రిబుల్ రైడింగ్ తో పిల్లలు ఎక్కువ తిరుగుతున్నారు. తల్లిదండ్రులు దీనికి పూర్తి బాధ్యత వహించాలని పట్టణ ఎస్ఐ పేర్కొన్నారు. పలు బండ్లకు చలాన్లను వేయడం జరిగిందని ఇది నిరంతర ప్రతిగా కొనసాగుతుందని హెల్మెట్ లేకుండా ప్రయాణాలు సాగిస్తున్నారు. ఇందులో చాలావరకు మైనర్‌లో ఉన్నారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అని ఎస్ఐ శివకుమార్ పేర్కొన్నారు. శాంతినగర్ లో, పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు బండ్లు ఇవ్వకుండా చూడాలని అని వారి బాధ్యతని వారి భవిష్యత్తును పాడు చేయకూడదని ఎస్ఐ వివరించారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17 (సిరి న్యూస్):** విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేయిన్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఏసీపీ కేఎం కిరణ్‌కుమార్, జిఎస్టీ డిప్యూటీ కమిషనర్ మధుసూదనాచారి, వేఆ ముఖ్య సలహాదారు మారోజు సుదర్శనాచారి, రాష్ట్ర కోశాధికారి రమేశ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేవా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, కె నర్సింహ మూర్తి, ధ్యక్షులు రాజీపేట ప్రకాష్ చారీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శివలింగ వరప్రసాద్, కోశాధికారి శేఖర్ జిల్లాఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17(సిరి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్, జన్మదిన సందర్భంగా సోమవారం సంగారెడ్డి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలోని "పట్నం మాణిక్యం ఫౌండేషన్" ఆధ్వర్యంలోని, పట్నం రవితేజ, టీఆర్ఎస్ యువ నాయకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోని పిఎంకె సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ దేవాలయం వార్షికోత్సవం



**చేగుంట, ఫిబ్రవరి 17 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం లోని హనుమాన్,భవాని రామలింగేశ్వర స్వామి 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమము, శివపార్వతుల కళ్యాణం, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూన రాములు, అయిత పరంజ్యోతి, రఘురాములు దివాకర్ దంపతులతో పాటు కూన సంతోష్, కూన సురేష్, కాసం శంకర్, వంజరి శ్రీనివాస్, గోలి మహేష్, చేతన్, సుధాకర్, మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా హనుమాన్ దేవాలయం వార్షికోత్సవం





**చేగుంట, ఫిబ్రవరి 17 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం లోని హనుమాన్,భవాని రామలింగేశ్వర స్వామి 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమము, శివపార్వతుల కళ్యాణం, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూన రాములు, అయిత పరంజ్యోతి, రఘురాములు దివాకర్ దంపతులతో పాటు కూన సంతోష్, కూన సురేష్, కాసం శంకర్, వంజరి శ్రీనివాస్, గోలి మహేష్, చేతన్, సుధాకర్, మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**శివంపేట్, ఫిబ్రవరి 17 ( సిరి న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుఅని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివంపేట్ మండల కేంద్రం లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ మొక్కలు నాటారు, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన అభివృద్ధి సాధించిందని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి అన్ని రంగాల్లోనూ తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.

గ్రామీణ అభి వృద్ధి, రైతుల సంక్షేమం, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు కలిగించాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కు ఆప్షన్ మెంబర్ మన్సూర్, మాజీ జెడ్పీటిసి పబ్బమహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమకాంత్ రెడ్డి, సిలువేరి వీరేశం, యాద గౌడ్, మహేందర్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, శివంపేట్ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, కల్లూరి వెంకటేష్, మహేందర్ రెడ్డి, పాంబండ మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, నాగేశ్వరరావు రాజేందర్, శ్రీనివాస్ గౌడ్,కృష్ణారావు, నరేష్ నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం



■ ఘనంగా కేసీఆర్ జన్మదినోత్సవం

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 17 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిబిరం నిర్వహించారు. నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు రక్తదాతలు 35 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మాజీ జెడ్పిటిసి నరసింహా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మాజీ ఎంపీటీసీ ముజామిల్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు నగేష్, జిల్లా నాయకురాలు చింతల గీతారెడ్డి టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు నల్గొండ రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్లు వెంకటేశం రాజు, సల్మాన్ మాజీ ఉపసర్పంచ్ సిద్దు హాజరయ్యారు.

# గజ్వేల్ లో రాజా మార్కండేయ సినీయూనిట్ సందడి



**గజ్వేల్, ఫిబ్రవరి 17(సిరి న్యూస్):** శ్రీ జగన్మాత రేణుక క్రియేషన్ పతాకంపై నిర్మించిన రాజా మార్కండేయ వేట మొదలైంది చిత్ర యూనిట్ సభ్యులు గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో ఆటపాటలతో గెట్ టుగెదర్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బన్నీ యశ్వంత్, ప్రొడ్యూసర్స్ సామా శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్, హీరోయిన్ దేవి, మ్యూజిక్ డైరెక్టర్ మీరావలి షేక్, కో ప్రొడ్యూసర్ గౌరిశెట్టి శ్రీనివాసు లు మాట్లాడు తూ శ్రీ జగన్మాత రేణుక క్రియేషన్ పతాకంపై చిత్రీకరించిన ఫోర్ ఫౌండర్స్ ఆధ్వర్యంలో రాజా మార్కండేయ వేట మొదలైంది అనే సినిమాను ఎంతో ఇష్టంతో నిర్మించామని, ఈ చిత్రం ఎంతో సందేశాత్మకమైన చిత్రమని, ప్రేక్షకులను కచ్చితంగా ఎంటర్టైన్ చేస్తుందని త్వరలో ఈ సినిమాను రిలీజ్ చేసి ప్రేక్షకులముందుకు తీసుకువస్తామని అన్నారు. మా యొక్క చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ గా గౌరిశెట్టి శ్రీనివాస్,విలన్ పాత్రదారుడు నాగేష్ ,సామ నరేష్ ,గౌరిశెట్టి శ్రీనివాస్ ,పూజారి పాత్రలో మెప్పించిన వంగపల్లి అంజయ్య స్వామి, ఫ్రెండ్స్ పాత్రలో నటించిన సామ నికిత, భార్గవి, మేకప్ ఆర్టిస్ట్ రమ్యశ్రీ బిట్టు,అసిస్టెంట్ డైరెక్టర్ శంకర్ ధరావత్ , టెక్నిషియన్స్ , చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు విద్యార్థుల భవిష్యత్‌కు చాలా ముఖ్యం



- ప్రణాళికాబద్ధంగా చదువుకొని వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదవాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 17 సిరి న్యూస్ :** విద్యార్థులు జీవితంలో ఎలాంటి స్థానాలకు చేరుకోవాలో, ఎలాంటి ఉద్యోగాలలో స్థిరపడాలో అనే విషయాలను పదో తరగతిలోనే ఆలోచించుకోవాలని, భవిష్యత్ లో నిలదొక్కుకోవాలి అంటే పదో తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ లాంటివని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి చెప్పారు. సోమవారం సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ జిల్లా పరిషత్ స్కూల్‌ను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల కిచెన్, మిడ్ డే మీల్ క్వాలిటీ, వాష్ రూమ్స్‌ను పరిశీలించారు. కంప్యూటర్, సైన్స్ ల్యాబ్స్, క్లాస్ రూమ్స్‌ను తనిఖీ చేసిన అనంతరం పదో తరగతి విద్యార్థులతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకొని వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.

చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుద లతో చదవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఏది చేయాలన్నా పదికి ముడిపడి ఉంటుందని అందుకే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలను సులభంగా తీసుకోకూ డదని సూచించారు. పదో తరగతి విద్యార్థుల పరీక్షలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, చదువులో వెనక బడిన వారి విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లోని పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబడ్డారు. ఈ పర్యటనలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఏంఈఓ రాథోడ్, తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రాక కోసం యావత్ తెలంగాణ ఎదురుచూపు

- అన్ని కష్టాలు తీరుతాయి..ఎవరు అధైర్య పడొద్దు
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి



**రామాయంపేట, ఫిబ్రవరి 17 (సిరి న్యూస్)** :తెలంగాణకు పూర్వ వైభవం వస్తుందని, అన్ని కష్టాలు తీరుతాయని, ఎవరు కూడా అధైర్య పడకుండా ఉండాలని, కెసిఆర్ రాక కోసం యావత్ తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని,కెసిఆర్ రాగానే అన్ని రకాల సమస్యలు తీరుతాయని బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రామయంపేటలో కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయేది కెసిఆర్ పాలనేనని దీనికోసం యావత్ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. నేడు ఏ ఒక్క పథకం సక్రమంగా అమలుకావకపోవడంతో పాటు, ఇచ్చిన పథకాలు కూడా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉండే కెసిఆర్ 100 సంవత్సరాల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని భగవంతుని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లి జితేందర్ గౌడ్. బాదే చంద్రం. కొండల్ రెడ్డి.ఎస్.కె అహ్మద్.ఉమామహేశ్వర్.అస్సుద్దిన్. దోమకొండ చిన్న శ్రీనివాస్. చింతల రాములు. చింతల ఏసుపాల్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన



**రామయంపేట, ఫిబ్రవరి 17(సిరి న్యూస్):** రామాయంపేట మండలం దొంగల ధర్మారం గ్రామంలో జరుగుతున్న టు వంటి డిజిటల్ క్రాప్ సర్వే విధానాన్ని రామాయంపేట ఇన్చార్జ్ సహాయ వ్యవ సాయ సంచాలకులు రాజ నారాయణ పరిశీలించారు. మాట్లాడుతూ డిజిటల్ క్రాఫ్ సర్వే నిమిత్తం ప్రత్యేకంగా రూపొం దించినటువంటి యాప్ నందు రైతుల యొక్క పంట విస్తీర్ణం వారిగా సర్వే నంబర్ వారిగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రాల్లో పర్యటిస్తూ పంటల విస్తీర్ణాన్ని నిక్షిప్తం చేయడం జరుగుతుందని ఈ విధా నం వల్ల రైతులకు ఎంతో లాభం చేకూ రుతుందని అదేవి ధంగా మండల వ్యాప్తం గా ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారు ఖచ్చిత మైనటువంటి వివరా లను రూపొం దించడానికి ఈ సర్వే ఉప యోగపడుతుం దన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయడానికి ముందస్తుగానే ప్రణాళిక రచించుకోవడా నికి ఈ డిజిటల్ క్రాఫ్ సర్వే ఎంతో గానో ఉపయోగ పడుతుందని తెలిపారు మండల వ్యాప్తంగా రామయంపేట ,కాట్రియాల ,అక్కన్నపేట, దొంగల ధర్మారం గ్రామా లను డిజిటల్ క్రాప్ సర్వే నిమిత్తం ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైతులు తప్పకుండా తమ విస్తీర్ణంలో గల భూమిలో ఏ పంటలు వేశారనే విషయాలను తప్పని సరిగా తమ క్లస్టర్ పరిధిలో గల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలని ఈ డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి సాయి కృష్ణ రైతులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పడలేదని ఎమ్మెల్యేకు వినతిపత్రం



**కొల్చారం ఫిబ్రవరి 17 సిరి న్యూస్:** కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం కిష్టాపూర్ గ్రామాలకు చెందిన రెండు వందల మంది రైతులకు పెట్టుబడి సహాయం అందలేదని సోమవారం నాడు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆ రోపించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. 2023 వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందరికీ పెట్టుబడి సహాయం అందిందని ప్రస్తుతమున్న ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తూ సీసీఎల్ లోపం వల్ల లోని సమస్యలు ఉన్నాయని అధికారులు అన్నట్టు తెలిపారు. త్వరితగతిన రైతు భరోసా పెట్టుబడి సాయం వెంటనే అందజేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళం



**జిన్నారం, ఫిబ్రవరి17 సిరి న్యూస్ :** జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆర్ సి పురం మండల అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు తెల్లాపూర్ మల్లారెడ్డి 65 వేల రూపాయల విలువగల రెండు టేకు డోర్లు అందజేయడం జరిగింది. ఆయనకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి బ్రహ్మేందర్ మాజీ వార్డ్ మెంబర్లు లింగం మంద రమేష్ బ్రహ్మేందర్ గౌడ్ తోట నర్సింగరావు బండి శ్రీకాంత్ గౌడ్ ఏర్పుల భాస్కర్ పాల్గొన్నారు.

# రేకుల షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**శివంపేట్, ఫిబ్రవరి 17 ( సిరి న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలో దుర్గమ్మ గుడి వద్ద ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా రూ.లక్ష స్వంత ఖర్చుతో రేకుల షెడ్డు నిర్మాణం చేయిస్తున్నారు. షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రాజుపేట పద్మావెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీనరసయ్య, సీనియర్ నాయకులు బాసంపల్లి రామ గౌడ్ వంజరి కొండల్ పోచ గౌడ్, కోవూరి వెంకటేష్, దొడ్ల అశోక్, ముయ్యిడి సింహం, కమలయ్య గారి లక్ష్మీనారాయణ, పైనం యాదగిరి, వరగంటి రమేష్‌గుప్తా, త్రినేష్‌గౌడ్ ఖదీర్ సాయి వజ్జ హరి, రేవంత్ తిరుపతి, నవీన్, పంభాల అజయ్, బాలు ముద్దగల దుర్గేష్, ముత్యాలు, బలరాం అంజి, పి ఎం జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**అందోల్, ఫిబ్రవరి 17 సిరి న్యూస్:** జోగిపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్, ఈ కార్యక్రమం లో డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ శ్రీ పి జైపాల్ రెడ్డి మాజీ ఎఎంసీ చైర్మన్లు పి నారాయణ, డి బి నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, రామ గౌడ్, జోగు బాలయ్య, పైతర సాయికుమార్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఎ.శంకరయ్య, మాణిక్ రెడ్డి, మాచర్ల విజయ్ కుమార్, నాగ రత్నం గౌడ్, శేషు కుమార్, శివ కుమార్, మహేష్ యాదవ్, బిర్ల శంకర్, వుసా నాగరాజు, పత్తి వీరేశం, సాయి కుమార్, విజయ్ కుమార్, మల్లేశం, ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీనివాస్, ఖాజా పాషా, శఖిల్, ఖలీల్, సాబేర్, ఇమ్రాన్, వడ్ల శ్రీనివాస్, సుధాకర్ గౌడ్, కోన్యాల నాగరాజు, రొయ్యల శేఖర్ ఆది అశోక్ దివిటి శివ పోతుల నాగరాజు మోగులయ్య, దాసరి దుర్గేశ్, పరిపూర్ణం తదితరులు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిని పరిశీలించిన విద్యార్థులు



సంగారెడ్డి, ఫిబ్రవరి 17 ( సిరి న్యూస్ ).తార ప్రభుత్వ కళాశాల ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం విద్యార్థులు ఉపాధ్యాయులు డాక్టర్ వి.వి. మల్లిక జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణిని సరిశీలించారు. ఈ పరిశోధనలో విద్యార్థులు, రంజిత్, ఆవని, వైష్ణవి, నందిని, మోసిన్, సోహెల్, పాల్గొన్నారు. ఇటువంటి పరిశోధనలు చేపట్టడానికి ప్రేరణ అందించిన జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ రత్న ప్రసాద్ కి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పరమేశ్వర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



**హత్నూర, ఫిబ్రవరి 17 సిరి న్యూస్** హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన గడ్డమీది నర్సింహులుకు 60 వేలు,ఆరెగాళ్ల వినోద్ కుమార్ కు 60 వేలు,అజ్జమర్రీ కృష్ణకు 35 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ఆర్థిక భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోటంల వెంకటేశం, కిష్టయ్య,బైసాని వెంకటేశం గుప్తా,కొన్యాల వెంకటేశం, దుర్గారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజావాణికి 43 దరఖాస్తులు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17 ( సిరి న్యూస్ )** :జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులు 43 దరఖాస్తులను అందజేశారని తెలిపారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాగా రెవెన్యూ శాఖ 15 ,సర్వే ల్యాండ్ 2, పంచాయతీ & పి టి విభాగం 3, పంచాయతీరాజ్ 4, డి ఆర్ డి ఓ 1, మున్సిపల్ 2, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 4, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 6, వైద్య & ఆరోగ్యశాఖ 3, ఎక్సైజ్ శాఖ 1, దరఖాస్తులుఅందాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు , ప్రజలు ,తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తా



**రామచంద్రపురం, ఫిబ్రవరి 17 సిరి న్యూస్:** పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి, శివాలయం దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమంలో ఎంఎల్ఏ జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణాలకు సొంత నిధులు విరాళంగా అందించామని తెలిపారు. దేవాలయాలతో పాటు మసీదులు, చర్చిలను సైతం నిర్మించామని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దేవాలయాల నిర్మాణాలు సంపూర్ణ సహకార అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, ఉమేష్, రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, మల్లారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, తాజా మాజీ కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**హత్నూర, ఫిబ్రవరి 17 సిరిన్యూస్:** సీఎం బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకలను హత్నూర మండలం దౌలతాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఒక్క కేసీఆర్ కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమతుల్య పాలన కెసిఆర్ నాయకత్వంలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, టిఆర్ఎస్ నాయకులు శివశంకరరావు, రామచంద్రారెడ్డి, వీరేశం గౌడ్, కిషోర్, సురేష్ గౌడ్, మధు ,రాము యాదవ్, అజ్జు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17 ( సిరి న్యూస్ ):** తెలంగాణ సాధకుడు, బంగారు తెలంగాణ స్వాప్నికుడు కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలందరూ అంక్షిస్తున్నారని సంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ అన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. భారీ కేక్ కట్ చేసి,క్యాంపు కార్యాలయ ఆవరణలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ..కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలందరూ కోరుకుంటున్నారు . తెలంగాణ రూపురేఖలు మార్చిన ఘనంత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మళ్ళీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలందరూ కోరుతున్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి, మాజీ టీఎస్జీవోస్, రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, సీనియర్ నాయకులు హక్కీమ్ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బాలయ్య, శివరాజ్ పాటిల్, చింత గోపాల్, మందుల వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, డా.శ్రీహరి, విజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణను సాధించిన దీశాలి కేసీఆర్



■ ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వెల్దుర్తి,ఫిబ్రవరి 17( సిరి న్యూస్):** వెల్దుర్తి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయి పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.అనంతరం దవఖానాలోని రోగులకు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెన్నవరం మోహన్ రెడ్డి తోట నర్సింలు, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు, సల్ల మహేష్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మెదక్ రూరల్, ఫిబ్రవరి 17 సిరి న్యూస్ :** మెదక్ మండల పరిధిలోని మంబోజీపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని ఘనంగా జరుపుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించి కెసిఆర్ఆయురారోగ్యాలతోఉండాలనిపూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ నాయకుడు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని, అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అందరి మన్ననలను పొందారని గుర్తుచేశారు.ఈకార్యక్రమంలో మాజీసర్పంచి గౌండ్ల అంజయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీలు కుమ్మరి నాగయ్య, మేకల రాములు, మాజీ ఉపసర్పంచ్ బోధ సత్తయ్య బి ఆర్ ఎస్ వి నాయకులు గంజి నవీన్, మంబోజి పల్లి గ్రామ అధ్యక్షులు కుమ్మరి రమేష్, యూత్ నాయకులు మేకల శేఖర్, గోపని సాయి, కుమ్మరి నవీన్, మహేష్, గంజి వంశీకృష్ణ కిచ్చన్న గారి మధుపాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మనోహరాబాద్, ఫిబ్రవరి 17, సిరి న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలోని కాల్ల కల్ బంగా రమ్మ దేవాలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ నాయకుడు పురం రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని, అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అందరి మన్ననలను పొందారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని, ప్రజలకు సంక్షేమ పథకాలు దరి చేరక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఈ వేడుకల్లో నాయకులు పూల అర్జున్, వెంకటేష్ గౌడ్, బిక్షపతి, యాదవ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నందు గౌడ్, రేణు కుమార్ , సత్యనారాయణ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఐడీఏ బొల్లారంలో...**

**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 17 సిరి న్యూస్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బి.ఆర్.ఎస్ అధినేత కె చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు బొల్లారం లో ఉన్న డిజైర్ సొసైటీలోని అనాథ పిల్లలకు పండ్లు స్వీట్లు మంచి కేక్ కట్ చేశారు. టిఆర్ఎస్ శ్రేణులు జై కేసీఆర్ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు. మాజీ కౌన్సిలర్లు,మాజీ ఎంపీటీసీలు, బి ఆర్ ఎస్ శ్రేణులు వేడుకల్లో పాల్గొన్నారు.




# దత్తగిరిలో కేసీఆర్ పేరున ప్రత్యేక పూజలు..



**ఝరాసంగం ఫిబ్రవరి 17 సిరి న్యూస్:** తెలంగాణ ఉద్యమ కారుడు మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో జహీరాబాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గోత్రనామాలతో సోమవారం జ్యోతిర్లింగాలకు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ లకు వస్త్రాలు సమర్పించి సన్మానించారు. వంద మంది వైదిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.కేసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని పీఠాధిపతులు వైదిక పాఠశాల విద్యార్థులు, ఆశీర్వదించారు.

# హత్నూర తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



**హత్నూర, ఫిబ్రవరి 17 సిరి న్యూస్ :** హత్నూర తహసీల్దార్ కార్యాలయం , జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలను సోమవారం ఆర్డిఓ రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమ మట్టి తవ్వకాలపై వరుసగా వస్తున్న ఫిర్యాదులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం పరిశీలించడం జరిగింది. అక్రమ మట్టి రవాణా తరలిస్తే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.అనంతరం కార్యాలయం లో ప్రతి ఒక్క విభాగం క్షుణంగా తనిఖీ చేశారు.కార్యాలయంకు వచ్చే ప్రతి ఒక్కరికి జవాబుదారీగా ఉండాలి. భూ సమస్యలు,విద్యార్థుల కులం, ఆదాయం సర్టిఫికెట్ జారీలో అలసత్వం వహించరాదని రెవెన్యూ అధికారులకు సూచించారు. వారి వెంట తహసీల్దార్ ఫర్హీన్ షేక్ హ,నాయబ్ తహసీల్దార్ దావూద్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 17సిరి న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా టీజీఐఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా నిర్మలజగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ సమావేశంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు,టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ హాఫిజ్ షేక్ షఫీ మరియు మాజీ కౌన్సిలర్లు మహిళా నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.